# రాష్ట్రాలకు పన్నులు.. పూర్వానుమతితో బిల్లులు

గ్రూప్స్ ప్రత్యేకం
పాలిటీ

**పరిపాలనా సంబంధాలు**

- కేంద్ర రాష్ట్రాల మధ్య సాధారణ పరిస్థితుల్లో పరిపాలనా సంబంధాల గురించి 11వ భాగంలో విస్తృతంగా పొందుపరిచారు. ఈ సంబంధాలనే మున్సిపల్ సంబంధాలు అని కూడా అంటారు. దైనందిన పరిపాలన అంశాలను కూడా కేంద్ర ప్రభుత్వం నియంత్రిస్తుంది.

**ప్రకరణ 256**

- ప్రతి రాష్ట్ర ప్రభుత్వం తన కార్యనిర్వహణాధికారాలను, పార్లమెంటు చేసిన చట్టాలకు లోబడి వినియోగించాలి. ఇందుకోసం కేంద్రం రాష్ట్రాలకు కొన్ని పరిపాలనా ఆదేశాలను జారీ చేయవచ్చు.

**ప్రకరణ 257 :** కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ కార్యనిర్వహణాధికారాలను నియంత్రించవచ్చు. రాష్ట్రాలు తమ అధికారాలను వినియోగించుకునే సందర్భంలో కేంద్ర ప్రభుత్వ అధికారాలు ప్రశ్నించే విధంగా ఉండరాదు.

- రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వ ఆస్తులైన రైల్వేలు, టెలికమ్యూనికేషన్లు మొదలగు ఇతర కేంద్ర ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలి. వాటి పరిరక్షణకు అయ్యే ఖర్చు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు తిరిగి చెల్లిస్తుంది.

**ప్రకరణ 258 :** రాష్ట్రపతి, రాష్ట్ర గవర్నర్ అంగీకారంతో షరతులతో, షరతులు లేకుండా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కొన్ని పాలనా విధులను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించవచ్చు.

**ప్రకరణ 258ఎ :** రాష్ట్ర గవర్నర్, కేంద్ర ప్రభుత్వ సమ్మతితో షరతులతో, షరతులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వ పాలనా విధులను కేంద్ర ప్రభుత్వానికి బదలాయించవచ్చు. ప్రకరణ 258ఎలో ఉన్న అంశాలను 1956లో 7వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు.

- ప్రకరణ 259ని 1956లో ఏడో రాజ్యాంగ సవరణ ద్వారా తొలగించారు.

**ప్రకరణ 260 :** భారత ప్రభుత్వం ఒక ఒప్పందం ద్వారా భారతదేశం బయట ఉన్న భూభాగాల పరిపాలనను చేపట్టవచ్చు.

**ప్రకరణ 261 :** దేశంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, సంస్థలు జారీ చేసిన ధ్రువ పత్రాలను పబ్లిక్ రికార్డులను న్యాయతీర్పులపై నమ్మకముంచి గౌరవించాలి.

- ప్రకరణ 262 ప్రకారం అంతర్రాష్ట్ర నదీ జలాలు, నదీ లోయకు చెందిన జలాల వినియోగం పంపిణీ లేదా నియంత్రణకు సంబంధించిన వివాదాలను పరిష్కరించడానికి పార్లమెంటు ప్రత్యేక ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేయవచ్చు.

**ప్రకరణ 263 :** భారత రాష్ట్రపతి ఒక అంతర్రాష్ట్ర మండలి ఏర్పాటు చేయవచ్చు. అంతర్రాష్ట్ర మండలికి హోదారీత్యా ప్రధానమంత్రి అధ్యక్షుడిగా ఉంటాడు. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల పాలకులు ఇందులో సభ్యులుగా ఉంటారు.

- అంతర్రాష్ట్ర వివాదాలకు సంబంధించిన అంశాలపై విచారణ చేసి సలహాలు ఇస్తారు. మొదటిసారి 1990లో అంతర్రాష్ట్ర మండలిని ఏర్పాటు చేశారు.

**ఆర్థిక సంబంధాలు**

- రాజ్యాంగంలో 12వ భాగంలో ప్రకరణలు 264 నుంచి 300 వరకు కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆర్థిక, ఆస్తి ఒప్పందాలు మొదలగు అంశాల గురించి ప్రస్తావించారు.

**ప్రకరణ 265 :** చట్టబద్ధత లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి పన్నులు విధించరాదు. అయితే ఫీజులు వసూలు చేయవచ్చు.

**ప్రకరణ 266 :** కేంద్ర సంఘటిత నిధి, రాష్ట్ర సంఘటిత నిధి, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ పద్దులు ఉంటాయి.



- కేంద్ర సంఘటిత నిధిలోకి కేంద్ర ప్రభుత్వానికి వచ్చే అన్ని ఆదాయాలను, రుణాలను జమ చేస్తారు. అలాగే రాష్ట్ర సంఘటిత నిధిలోకి రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే అన్ని ఆదాయాలు జమ చేయబడతాయి.
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పద్దుల్లోకి ప్రజల పొదుపు మొత్తాలను జమ చేస్తారు. ఉదా: ప్రావిడెంటు ఫండ్, పోస్టల్ సేవింగ్స్, కేంద్రం జారీ చేసిన పొదుపు పత్రాల ద్వారా వచ్చిన మొత్తాలను ప్రభుత్వ ఖాతాలోకి జమ చేస్తారు.

**ప్రకరణ 267 :** కేంద్ర ఆగంతుక నిధి, రాష్ట్ర ఆగంతుక నిధులు ఉంటాయి. ఊహించని ఖర్చులను, ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాల ద్వారా జరిగిన నష్టాలను, ఖర్చులను భరించడానికి రాష్ట్రపతి, గవర్నర్‌ల పేరుతో ఆగంతుక నిధి నిర్వహిస్తారు.

- పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభల ఆమోదానికి లోబడి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నిధులను నిర్వహిస్తాయి.

**ప్రకరణ 268 కేంద్ర రాష్ట్రాల మధ్య వనరుల విభజన**

- కేంద్ర రాష్ట్రాల వనరుల విభజనకు సంబంధించి మౌలిక రాజ్యాంగంలో ప్రస్తావించిన అంశాల్లో ఈ మధ్యనే భారీ మార్పులు చేశారు.
- 2000లో 80వ రాజ్యాంగ సవరణ, 2003లో 88వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ మార్పులు చోటు చేసుకున్నాయి.
- 10వ ఆర్థిక సంఘం సిఫారసు మేరకు 80వ రాజ్యాంగ సవరణ చేశారు. దీని ప్రకారం కేంద్రానికి వచ్చిన పన్నుల వాటాలో 29 శాతం ఇవ్వాలని సిఫారసు చేశారు. ఈ పద్ధతినే 'ప్రత్యామ్నాయ నిధుల బదిలీ' అంటారు. ఇది 1996, ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ పద్ధతి ద్వారా కేంద్ర పన్నులైన ట్యాక్స్, ఎక్సైజ్ సుంకాల్లో రాష్ట్రాలకు కూడా వాటా ఉంటుంది.
- 88వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రకరణ 266ఎ లో సర్వీస్ ట్యాక్సును చేర్చారు. సర్వీస్ ట్యాక్సును కేంద్ర ప్రభుత్వం విధిస్తుంది. కానీ వసూలైన నికర మొత్తాన్ని కేంద్ర, రాష్ట్రాలు పంచుకుంటాయి.
- ప్రకరణ 268 ప్రకారం కొన్ని పన్నులను కేంద్రం విధిస్తుంది. కానీ రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేసి రాష్ట్ర ప్రభుత్వాలే తీసుకుంటాయి.

ఉదా: 1. బిల్స్ ఆఫ్ ఎక్స్ఛేంజ్
2. చెక్కులు
3. ప్రామిసరీ నోటు
4. బీమా పాలసీల బదలాయింపు
5. కంపెనీ షేర్‌ల బదలాయింపు
6. ఆల్కహాల్ ఆధారంగా తయారు చేసిన ఔషధాలు
7. సౌందర్య సంబంధ పదార్థాలపై ఎక్సైజ్ డ్యూటీలు, స్టాంపు డ్యూటీలు

**ప్రకరణ 269 :** కేంద్రం విధించి కేంద్రం వసూలు చేసి రాష్ట్రాలకు బదలాయించే పన్నులు

- అంతర్రాష్ట్ర రవాణాలో జరిగే వస్తువుల అమ్మకం, కొనుగోలుపై విధించే పన్నులను కేంద్రం విధించి, కేంద్రం వసూలు చేసి రాష్ట్రాలకు బదలాయిస్తుంది.

**ప్రకరణ 270 :** కొన్ని పన్నులు కేంద్రమే విధించి కేంద్రమే వసూలు చేస్తుంది. వసూలు చేసిన మొత్తం కేంద్ర, రాష్ట్రాల మధ్య విభజింపబడుతుంది. ఉదా: వ్యవసాయేతర ఆయ పన్ను, సెంట్రల్ ఎక్సైజ్ అలాగే రాష్ట్ర జాబితాలో ప్రస్తావించని ఇతర పన్నులు.

**ప్రకరణ 271 ప్రకారం కొన్ని పన్నులపై సర్‌చార్జీలు**

- పార్లమెంటు ఒక చట్టం ద్వారా ప్రకరణ 269, 270లో ప్రస్తావించని పన్నులపై సర్‌చార్జీలు విధించవచ్చు.
- ప్రకరణ 273 ప్రకారం అసోం, బీహార్, ఒడిశా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు జనుము, జనుము ఆధారిత ఎగుమతి సుంకాలకు సంబంధించి ప్రత్యామ్నాయ గ్రాంటులను కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది.

**ప్రకరణ 274 :** రాష్ట్రాలకు సంబంధించి పన్నుల విషయంలో పార్లమెంటులో బిల్లులు ప్రవేశపెట్టడానికి రాష్ట్రపతి పూర్వానుమతి కావాలి.

**ప్రకరణ 275 ప్రకారం సహాయ నిధులు**

- కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ప్రత్యేక అవసరాల అభివృద్ధి కోసం సహాయక నిధులు ఇస్తుంది. ఇవి రెండు రకాలు. 1. చట్టబద్ధ గ్రాంటులు, 2. విచక్షణ గ్రాంటులు
- చట్టబద్ధమైన గ్రాంటులు అంటే ఆర్థిక సాయం అవసరమైన రాష్ట్రాలకు పార్లమెంటు ఒక చట్టం ద్వారా కేంద్ర ఆర్థిక సంఘం సిఫారసు మేరకు సాధారణ నిధులు, ప్రత్యేక అవసరాల నిమిత్తం (ఎస్సీ, ఎస్టీల సంక్షేమం) నిధులు ఇస్తుంది.
- 282 ప్రకారం పార్లమెంటు ఏ రాష్ట్రానికైనా ప్రజా సౌకర్యార్థం ఆర్థిక సంఘం సిఫారసు మేరకు నిధులు ఇస్తుంది.

## ఉపరాష్ట్రపతి

- భారత రాజ్యాంగంలో 5వ భాగంలో ప్రకరణ 63 నుంచి 69 వరకు ఉపరాష్ట్రపతికి సంబంధించి సమగ్రమైన వివరణ ఉంది. ఈ పదవిని అమెరికా ఉపాధ్యక్షుడు పదవితో పోల్చవచ్చు.
- నిబంధన 63 ప్రకారం భారతదేశానికి ఒక ఉపరాష్ట్రపతి ఉంటారు. భారత రాజ్యాంగ రచనా సంఘం మొదట ఉపరాష్ట్రపతి పదవిని కల్పించలేదు. అయితే రాజ్యాంగ పరిషత్తు ముఖ్య సలహాదారుడైన బి.ఎన్.రావు సూచనలు చేశారు. రాష్ట్రపతి మరణించినా, సెలవు తీసుకున్నా విధులను నిర్వర్తించే పరిస్థితి లేకపోయినా కొత్త రాష్ట్రపతి ఎన్నిక అయ్యేంతవరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, పార్లమెంట్‌లోని సభాధ్యక్షులు ఒక కమిషన్‌గా ఏర్పడి, కేంద్ర ప్రభుత్వ పరిపాలన కొనసాగించాలని సూచించారు. ఆ తర్వాత జరిగిన చర్చల్లో హెచ్.సి. కామత్ మొదలగువారు ఉపరాష్ట్రపతి పదవిని సృష్టించడానికి కృషి చేశారు.

**ఉపరాష్ట్రపతి – అర్హతలు**

ప్రకరణ 66లో ఉపరాష్ట్రపతి అర్హతలను తెలిపారు.
భారతీయ పౌరుడై ఉండాలి.
35 సంవత్సరాలు నిండి ఉండాలి

- రాజ్యసభ సభ్యుడిగా ఎన్నిక కావడానికి కావలసిన ఇతర అర్హతలు ఉండాలి

**షరతులు**

- ఉపరాష్ట్రపతి పదవికి పోటీచేస్తున్న అభ్యర్థి నామినేషన్ పత్రాన్ని ఉపరాష్ట్రపతిని ఎన్నుకునే నియోజక గణంలోని 20 మంది సభ్యులు ప్రతిపాదించాలి. మరొక 20 మంది సభ్యులు బలపరచాలి. అలాగే 15,000 రూపాయలు ధరావత్తు చెల్లించాలి.

**ఎన్నిక**

- ప్రకరణ 66 ప్రకారం పార్లమెంట్ ఉభయసభల సభ్యులు (నామినేటెడ్‌తో సహా) నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో ఎన్నుకుంటారు. మౌలిక రాజ్యాంగం ప్రకారం పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ఉపరాష్ట్రపతిని ఎన్నుకునే ఏర్పాటు ఉండేది. 1961లో 11వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ పద్ధతిని మార్చారు.

**పదవీకాలం**

- ప్రకరణ 67 ప్రకారం ఉపరాష్ట్రపతి పదవిలోకి ప్రవేశించిన రోజు నుంచి 5 సంవత్సరాలు పదవిలోఉంటాడు. రెండు పర్యాయాలు పోటీ చేయవచ్చు. ఈ విషయం గురించి రాజ్యాంగంలో ప్రత్యేకంగా ప్రస్తావించలేదు.

**ఉపరాష్ట్రపతి పదవి – ఖాళీ ఏర్పడే పద్ధతి**

- పదవీకాలం పూర్తి అయినప్పుడు, రాజీనామా చేసినప్పుడు (ఉపరాష్ట్రపతి రాజీనామా పత్రాన్ని రాష్ట్రపతికి ఇస్తాడు), తొలగించినప్పుడు, సుప్రీంకోర్టు ఉపరాష్ట్రపతి ఎన్నిక తీర్పు చెల్లదని చెప్పినప్పుడు

**మరణించనప్పుడు**

**తొలగించే పద్ధతి**

- ప్రకరణ 67లో తెలిపిన పద్ధతి ప్రకారం ఉపరాష్ట్రపతిని తొలగిస్తారు. ఇది మహాభియోగ తీర్మాన ప్రక్రియకాదు. ఇది ఒక సాధారణ పద్ధతి. ఉపరాష్ట్రపతి తొలగించడానికి ప్రత్యేక కారణాలను రాజ్యాంగంలో ప్రస్తావించలేదు. కాని రాజ్యాంగ ఉల్లంఘన మొదట రాజ్యసభలో మాత్రమే ప్రవేశపెట్టాలి. 14 రోజుల ముందస్తు నోటీసు ఇవ్వాలి. ఈ తీర్మానాన్ని రాజ్యసభ మొత్తం సభ్యులతో మెజారిటీ సభ్యుల చేత ఆమోదిస్తే ఆ తర్వాత లోక్‌సభ కూడా ఈ తీర్మానానికి అంగీకారం తెలిపితే ఉపరాష్ట్రపతిని తొలగిస్తారు.
- ఇంత వరకు ఏ ఉపరాష్ట్రపతిని కూడా తొలిగించలేదు.

**జీతభత్యాలు**

- ఉపరాష్ట్రపతికి ప్రత్యేక జీతభత్యాలు ఉండవు. ప్రకరణ 97 ప్రకారం రాజ్యసభ చైర్మన్ హోదాలో జీతభత్యాలు పొందుతారు. వీటిని పార్లమెంట్ ఒక చట్టం ద్వారా నిర్ణయిస్తుంది. ప్రస్తుతం ఉపరాష్ట్రపతికి 4 లక్షల రూపాయల వేతనాన్ని ఇతర సౌకర్యాలు పొందుతున్నాడు. అలాగే పెన్షన్ సౌకర్యం కూడా ఉంటుంది.

**అధికారాలు**

- ఉపరాష్ట్రపతి రెండు ముఖ్యమైన అధికారాలు నిర్వహిస్తారు. రాజ్యసభకు హోదారీత్యా అధ్యక్షుడిగా వ్యవహరించడం (ప్రకరణ 89 ప్రకారం)
- తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరించడం (ప్రకరణ 65 ప్రకారం)
- ఉపరాష్ట్రపతి పదవిరీత్యా రాజ్యసభకు (Ex-Officio) అధ్యక్షుడు. ఈ హోదాలోనే రాజ్యసభ సమావేశాలకు అధ్యక్షత వహిస్తాడు. సభా సమావేశాలను నిర్వహిస్తాడు. పార్లమెంట్ సంస్థలతో రాజ్యసభ జరిపే అన్ని ఉత్తర ప్రత్యుత్తరాలు ఆయన పేరుతోనే జరుగుతాయి. ఉపరాష్ట్రపతి రాజ్యసభలో సభ్యుడు కానందువల్ల సాధారణ ఓటు హక్కు ఉండదు. కానీ బిల్లుల అనుకూల, వ్యతిరేక ఓట్లు సమానంగా వచ్చినప్పుడు నిర్ణాయక ఓటు హక్కు (Casting Vote)ను వినియోగిస్తాడు.
- ప్రకరణ 65 ప్రకారం కొన్ని సందర్భాల్లో ఉపరాష్ట్రపతి రాష్ట్రపతిగా వ్యవహరిస్తాడు. రాష్ట్రపతి పదవిలో ఖాళీ ఏర్పడినప్పుడు (మరణం, తొలగింపు, రాజీనామా కారణాలవల్ల) గరిష్ఠంగా 6 నెలలు మించకుండా లేదా కొత్త రాష్ట్రపతి ఎన్నికయ్యేంత వరకు రాష్ట్రపతిగా వ్యవహరిస్తాడు.

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

## విద్య, ఉద్యోగ సమాచారం

### ఎన్ఎండీసీలో....

**హైదరాబాద్‌లోని నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండీసీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 153
- **పోస్టులు:** జూనియర్ ఆఫీసర్ (ట్రెయినీ)
- **విభాగాలు:** కమర్షియల్, ఎన్విరాన్‌మెంట్, జియో అండ్ క్వాలిటీ కంట్రోల్, మైనింగ్, కెమికల్, సివిల్, మెకానికల్ తదితరాలు
- **అర్హతలు:** పోస్టును బట్టి డిప్లొమా, సీఏ/ఐసీఎంఏ, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ ఉత్తీర్ణతతోపాటు అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 10
- **వెబ్‌సైట్:** https://www.nmdc.co.in

### సీఎస్ఐఆర్‌లో...

**సీఎస్ఐఆర్-సెంట్రల్ ఎలక్ట్రోకెమికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 37
- **పోస్టులు:** టెక్నికల్ అసోసియేట్,టెక్నీషియన్స్
- **అర్హతలు**, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 6
- **వెబ్‌సైట్:** https://www.cecri.res.in

### కన్సల్టెంట్ పోస్టులు..

**కోల్‌కతాలోని సత్యజిత్ రే ఫిల్మ్ అండ్ టెలివిజన్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 13
- **పోస్టులు:** కన్సల్టెంట్, అకడమిక్ కన్సల్టెంట్, లీగల్ అడ్వైజర్, అకడమిక్ కోఆర్డినేటర్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 30
- **వెబ్‌సైట్:** https://srfti.ac.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: ఉద్యమ చరిత్ర, సైన్స్ అండ్ టెక్నాలజీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# భారతదేశ మొదటి రాడార్ ఇమేజింగ్ శాటిలైట్?

గ్రూప్స్ ప్రత్యేకం
సైన్స్ అండ్ టెక్నాలజీ

**భారత అంతరిక్ష కార్యక్రమాలు**

1. కింది వాటిలో, భూపరిశీలన, ప్రకృతి విపత్తుల నివారణా కార్యక్రమాల్లో ప్రధాన భూమిక వహించే సంస్థ?
ఎ) స్పేస్ అప్లికేషన్ సెంటర్
బి) నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్
సి) ఇస్రో శాటిలైట్ సెంటర్
డి) విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్

2. కింది వాటిలో ఒకే ప్రయోగంలో 20 ఉపగ్రహాలను వాటి కక్ష్యల్లోకి చేర్చిన ఉపగ్రహ వాహక నౌక?
ఎ) PSLV-C33 బి) PSLV-C35
సి) PSLV-C34 డి) PSLV-C37

3. ప్రారంభంలో అంతరిక్ష పరిశోధనా కార్యక్రమాలు నిర్వహించింది?
ఎ) అంతరిక్ష విభాగం
బి) అణుశక్తి విభాగం
సి) INCOSPAR
డి) ఆంట్రిక్స్ కార్పొరేషన్ లిమిటెడ్

4. IRS శ్రేణిలోని ఉపగ్రహాలను ప్రయోగించే ముఖ్య ఉద్దేశం?
ఎ) అంతరిక్ష అన్వేషణ
బి) టెలీకమ్యూనికేషన్
సి) మార్గనిర్దేశన సేవలు
డి) రిమోట్ సెన్సింగ్

5. సమాచార ఉపగ్రహాలను ప్రవేశపెట్టే కక్ష్యలు?
ఎ) నిమ్న భూకక్ష్యలు
బి) సూర్యానువర్తన ధ్రువ కక్ష్యలు
సి) భూస్థిర కక్ష్యలు
డి) మధ్యస్థ భూకక్ష్యలు

6. కింది వాటిలో PSLV-C37 పేలోడ్ కానిది?
ఎ) Cartosat-2B
బి) INS-1A
సి) INS-1B
డి) Scatsat-1

7. కింది వాటిలో విద్యార్థులు రూపొందించిన ఉపగ్రహం కానిది?
ఎ) ప్రథం (Pratham)
బి) జుగ్ను (Jugnu)
సి) ఎడ్యుశాట్ (EDUSAT)
డి) స్టడ్‌శాట్ (STUDSAT)



8. కింది వాటిలో ఏ ఉపగ్రహం స్థానాన్ని SCAT SAT-1 తో భర్తీ చేయనుంది?
ఎ) Resource Sat-1
బి) Resource Sat-2
సి) Ocean Sat-2
డి) RITSAT-1

9. కింది వాటిలో స్వదేశీ తయారీ క్రయోజనిక్ ఇంజిన్‌ను ఉపయోగించిన ప్రయోగం?
ఎ) GSLV-F05
బి) GSLV-D6
సి) GSLV-D5
డి) GSLV-D3

10. కింది వాటిలో చంద్రయాన్-1 పేలోడ్ కానిది?
ఎ) Hyper Spectral Imager
బి) Terrain Mapping Camera
సి) Lyman-Alpha Photometre
డి) Lunar Laser Ranging Instrument

11. కింది వాటిలో ఆస్ట్రోసాట్‌లో పేలోడ్‌గా ఉపయోగించేది?
ఎ) Ultra violet Imaging/ Telescope
బి) Radiation Dose Monitor Experiment
సి) Thermal Infrared Imaging Spectrometre
డి) Hyper Spectral Imager

12. కింది వాటిలో MOM గెలుచుకున్న అవార్డ్?
ఎ) స్పేస్ అవార్డ్-2015
బి) అంతర్జాతీయ సహకార పురస్కారం -2014
సి) స్పేస్ పయోనీర్ అవార్డ్-2014
డి) స్పేస్ పయోనీర్ అవార్డ్-2015

13. GAGAN పేలోడ్ అమర్చని ఉపగ్రహం?
ఎ) GSAT-8 బి) GSAT-10
సి) GSAT-15 డి) GSAT-14

14. ప్రాంతీయ రిమోట్ సెన్సింగ్ కేంద్రాలు లేని ప్రాంతం?
ఎ) డెహ్రాడూన్ బి) హైదరాబాద్
సి) ఖరగ్‌పూర్ డి) జోధ్‌పూర్

15. కింది వాటిలో తిరువనంతపురంలో స్థాపించిన సంస్థ?
ఎ) LPSC బి) VSSC
సి) DECU డి) IISU

16. కింది వాటిలో ఇస్రో పరిశోధనా సంస్థ కానిది?
ఎ) Physical Research Laboratory
బి) ISRO Interial Systems Unit
సి) Master Control Facility Centre
డి) Space Application Centre

17. రెండు విభిన్న కక్ష్యల్లోకి ఉపగ్రహాలను పంపిన PSLV ప్రయోగం?
ఎ) PSLV-C35
బి) PSLV-C36
సి) PSLV-C37
డి) PSLV-C34

18. భారతదేశ మొదటి రాడార్ ఇమేజింగ్ శాటిలైట్?
ఎ) Resource Sat-2
బి) RISAT
సి) Ocean Sat
డి) Carto Sat

19. Stretched Rohini ఉపగ్రహ శ్రేణిని వాటి కక్ష్యల్లోకి చేర్చిన ఉపగ్రహ ప్రయోగ వాహక నౌక?
ఎ) SLV బి) ASLV
సి) GSLV డి) PSLV

20. భారత్‌లో రిమోట్ సెన్సింగ్ కార్యకలాపాలు ఏ ఉపగ్రహ ప్రయోగంతో ప్రారంభమయ్యాయి?
ఎ) ఆర్యభట్ట బి) భాస్కర-1
సి) రోహిణి డి) SROSS

21. కింది వాటిలో 17 మార్చి 2013 నాటికి సిల్వర్ జూబ్లీ జరుపుకొన్న కార్యక్రమం?
ఎ) భూపరిశీలన కార్యక్రమం
బి) భారత రిమోట్ సెన్సింగ్
సి) GAGAN డి) BHUVAN

22. కింది వాటిలో ఇస్రో పరిధిలో లేని సంస్థ?
ఎ) సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం
బి) లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్స్ సెంటర్
సి) ఫిజికల్ రీసెర్చ్ ల్యాబొరేటరీ
డి) స్పేస్ అప్లికేషన్ సెంటర్

23. కింది వాటిలో బెంగళూరులో ప్రధాన కార్యాలయం లేని సంస్థ?
ఎ) ఆంట్రిక్స్ కార్పొరేషన్
బి) ల్యాబొరేటరీ ఫర్ ఎలక్ట్రో ఆప్టిక్స్ సిస్టమ్స్
సి) ఇస్రో ట్రాకింగ్, టెలిమెట్రీ అండ్ కమాండ్ నెట్‌వర్క్
డి) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్

24. కింది వాటిలో అహ్మదాబాద్‌లో స్థాపితం కాని సంస్థ?
ఎ) స్పేస్ అప్లికేషన్ సెంటర్
బి) డెవలప్‌మెంట్ అండ్ కమ్యూనికేషన్ యూనిట్
సి) నేషనల్ అట్మాస్ఫియరిక్ రీసెర్చ్ ల్యాబొరేటరీ
డి) ఫిజికల్ రీసెర్చ్ ల్యాబొరేటరీ

25. భారతదేశపు అంతరిక్ష విశ్వవిద్యాలయంగా పేరుగాంచినది?
ఎ) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్
బి) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ
సి) నేషనల్ సారాబాయ్ స్పేస్ సెంటర్
డి) ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సెమీకండక్టర్

26. జాతీయ రిమోట్ సెన్సింగ్ కేంద్ర భూస్థావరం ఉన్నది?
ఎ) బాలానగర్ బి) జీడిమెట్ల
సి) షాద్‌నగర్ డి) జోధ్‌పూర్

27. జాతీయ రిమోట్ సెన్సింగ్ కేంద్రం ప్రాంగణం లేని ప్రాంతం?
ఎ) బాలానగర్ బి) షాద్‌నగర్
సి) జీడిమెట్ల డి) సనత్‌నగర్

28. కింది వాటిలో సరిగా జతపరచబడని జత?
ఎ) కేంద్ర రిమోట్ సెన్సింగ్ ప్రాంతీయ కేంద్రం – నాగాపూర్
బి) పశ్చిమ ప్రాంతీయ రిమోట్ సెన్సింగ్ కేంద్రం – జోధ్‌పూర్
సి) దక్షిణ ప్రాంతీయ రిమోట్ సెన్సింగ్ కేంద్రం – బెంగళూరు
డి) తూర్పు ప్రాంతీయ రిమోట్ సెన్సింగ్ కేంద్రం – పాట్నా

29. జాతీయ రిమోట్ సెన్సింగ్ సెంటర్ గగనతల సమాచార సేకరణ, ప్రాసెసింగ్ కేంద్రం ఎక్కడ ఉంది?
ఎ) జీడిమెట్ల బి) జోధ్‌పూర్
సి) అహ్మదాబాద్
డి) తిరువనంతపురం

30. స్కాట్‌శాట్-1 తో భర్తీ చేస్తున్న ఉపగ్రహం?
ఎ) ఓషన్‌శాట్-1 బి) ఓషన్‌శాట్-2
సి) రిసోర్స్ శాట్-1 డి) కార్టోశాట్-1

31. భారత్‌లో నెలకొల్పిన ప్రాంతీయ రిమోట్ సెన్సింగ్ కేంద్రాల సంఖ్య?
ఎ) 8 బి) 5
సి) 2 డి) 1

32. నేషనల్ అట్మాస్ఫియరిక్ రీసెర్చ్ ల్యాబొరేటరీ ఉన్నది?
ఎ) అహ్మదాబాద్ బి) హైదరాబాద్
సి) గాదంకి డి) బెంగళూరు

33. ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రోఫిజిక్స్, సౌరకుటుంబ అధ్యయనాలపై పరిశోధనా కార్యక్రమాలు నిర్వహించేందుకు అహ్మదాబాద్‌లో ఏర్పాటైన సంస్థ?
ఎ) నేషనల్ అట్మాస్ఫియరిక్ రీసెర్చ్ ల్యాబొరేటరీ
బి) డెవలప్‌మెంట్ అండ్ ఎడ్యుకేషనల్ కమ్యూనికేషన్ యూనిట్
సి) స్పేస్ అప్లికేషన్ సెంటర్
డి) ఫిజికల్ రీసెర్చ్ ల్యాబొరేటరీ

34. కింది వాటిలో తప్పుగా అమర్చిన జతను గుర్తించండి.
ఎ) ల్యాబొరేటరీ ఫర్ ఎలక్ట్రో-ఆప్టిక్స్ సిస్టమ్స్ – అహ్మదాబాద్
బి) ఫిజికల్ రీసెర్చ్ ల్యాబొరేటరీ – అహ్మదాబాద్
సి) స్పేస్ అప్లికేషన్ సెంటర్ – అహ్మదాబాద్
డి) డెవలప్‌మెంట్ అండ్ ఎడ్యుకేషనల్ కమ్యూనికేషన్ యూనిట్ – అహ్మదాబాద్

35. బెంగళూరులో స్థాపించిన ఇస్రో శాటిలైట్ సెంటర్‌కు సంబంధించిన సరైన వాక్యాలు గుర్తించండి.
వాక్యం 1- దీన్ని 1972లో ఏర్పాటు చేశారు
వాక్యం 2- తొలుత దీన్ని ఇండియన్ సైంటిఫిక్ శాటిలైట్ ప్రాజెక్ట్‌గా పిలిచారు
వాక్యం 3- స్వదేశీయంగా ఉపగ్రహాల డిజైన్, అభివృద్ధి, రూపొందించడం, పరీక్షించడం దీని ప్రధాన విధులు
ఎ) 1, 2, 3 బి) 1, 2
సి) 2, 3 డి) 1, 3

36. మొదటిసారి ప్రయోగించిన సంవత్సరం ఆధారంగా కింది ప్రయోగవాహక నౌకల్లో తప్పుగా అమర్చిన దాన్ని గుర్తించండి.
ఎ) శాటిలైట్ లాంచ్ వెహికల్ -1979
బి) అగ్‌మెంటెడ్ శాటిలైట్ లాంచ్ వెహికల్ – 1980
సి) జియో స్టేషనరీ శాటిలైట్ లాంచ్ వెహికల్ – 2001
డి) పోలార్ శాటలైట్ లాంచ్ వెహికల్ – 1993

37. అగ్‌మెంటెడ్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ASLV) దృష్ట్యా తప్పుగా ఇచ్చిన వాక్యాలు/వాక్యాన్ని గుర్తించండి.
వాక్యం 1 – ASLV నాలుగు అంచెల, ఘన ఇంధనాన్ని వినియోగించుకునే నౌక
వాక్యం 2 – 150 కిలోల బరువున్న పేలోడ్‌లను ఇది ప్రవేశపెడుతుంది
వాక్యం 3 – మొదట ASLVని 1987 మార్చి 24న ప్రయోగించారు
ఎ) 1 బి) 2, 3
సి) 3 డి) 2

38. కింది వాహకనౌకల్లో 8000 కిలోల బరువున్న ఉపగ్రహాలను నిమ్న భూకక్ష్యలోకి ప్రవేశపెట్టగలిగేది?
ఎ) PSLV-XL
బి) GSLV Mk -II
సి) GSLV-Mk 1
డి) LVM-III

39. కింది వాటిలో సరైనది గుర్తించండి.
వాక్యం 1 – GSLV Mk 3ను LVM-3 గా పరిగణిస్తారు
వాక్యం 2 – దీని ద్వారా 4000 కిలోల బరువైన ఉపగ్రహాలను భూస్థిర బదిలీ కక్ష్యల్లోకి ప్రవేశపెడతారు
వాక్యం 3 – ప్రయోగసమయంలో దీని బరువు 640000 కేజీలు
ఎ) 1, 2, 3 బి) 1, 2
సి) 2, 3 డి) 1, 3

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1.2 | 2.2 | 3.4 | 4.1 |
| 5.2 | 6.4 | 7.1 | 8.3 |
| 9.2 | 10.3 | 11.4 | 12.3 |
| 13.2 | 14.2 | 15.3 | 16.1 |
| 17.4 | 18.4 | 19.2 | 20.3 |
| 21.1 | 22.2 | 23.3 | 24.3 |
| 25.4 | 26.1 | 27.2 | 28.డి |
| 29.ఎ | 30.బి | 31.బి | 32.సి |
| 33.డి | 34.ఎ | 35.ఎ | 36.బి |
| 37.ఎ | 38.డి | 39.ఎ | |

తెలుగు అకాడమీ సౌజన్యంతో